మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 96 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad





## కదిలిన జగన్నాథ రథ చక్రాలు

**- ప్రారంభించిన సీఎం రేవంత్**

హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రను ఆయన ప్రారంభిం చారు. అనంతరం స్వామి వారికి హారతి ఇచ్చి పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "సర్వమతాలకు ప్రాధాన్యం ఇస్తాం. అన్ని మతాలకు చెందిన భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత. రాష్ట్రం శాంతి సౌఖ్యాలతో, సుభిక్షంగా ఉండా లని ఈ యాత్ర ద్వారా భగవంతుడిని కోరు కుంటున్నా. మానవ సేవే మాధవ సేవ అనే సూక్తితో మా ప్రభుత్వం పని చేస్తుంది. ఇలాం టి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు వస్తుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

**- మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు అర్హత**
**- ప్రకటించిన టీజీపీఎస్సీ**
**- అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు**

హైదరాబాద్ (ప్రజా మంటలు):
టీజీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ లాగిన్‌లోకి వెళ్లి చెక్ చేసుకోవచ్చు.తుది కీతో పాటు రిజల్ట్స్‌ను టీజీపీఎస్సీ ఒకేసారి విడుదల చేసింది. గ్రూప్-1 మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు.

### విజేతలకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ కు అర్హత సాధించిన 31,382 మందికి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. అక్టోబర్ 21 నుంచి 27 మధ్య జరిగే మెయిన్స్ పరీక్షలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు పెట్టారు. ప్రిలిమినరీ పరీక్షలో విజయం సాధించలేకపోయిన అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని విజ్ఞప్తి చేశారు. జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం, దాని కోసం ప్రయత్నించడం.. విజయం సాధించే వరకు ప్రయత్నాన్ని విరమించకపోవడం ఒక వ్యాపకంగా పెట్టుకున్నవారు ఎప్పటికైనా విజయతీరాలకు



చేరతారని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు.టీజీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలను ఆదివారం ఉదయం టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. తుది కీతో పాటు రిజల్ట్స్‌ను టీజీపీఎస్సీ ఒకేసారి విడుదల చేసింది. గ్రూప్-1 మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.

## సాగునీటి ప్రాజెక్టులను త్వరిగతిన పూర్తి చేయ్యండి

**పెండింగ్ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి**

**అధికారులను సీఎం రేవంత్ ఆదేశం**



హైదరాబాద్ (ప్రజా మంటలు):
రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.గోదావరి బేసిన్‌లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.గోదావరి బేసిన్‌తో పాటు కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన ? ప్రాజెక్టుల వివరాలపై ఇరిగేషన్? ఇంజనీర్ల నుంచి సీఎం ఆరా తీశారు. ఇప్పటికే చాలావరకు నిధులు ఖర్చుపెట్టి మధ్యలో వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయన్నారు. మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే గత ప్రభుత్వం వదిలేసిందన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయ

## తెలంగాణ పేగుబంధాన్ని తెంచుకున్నాం..

**- కేసీఆర్‌తో ఈవిషయమై చర్చిస్తా**

**- మాజీ ఎంపీ వినోద్ కీలక వ్యాఖ్యలు**




కరీంనగర్ (ప్రజా మంటలు): టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి తెలంగాణ పేగుబంధాన్ని తెంచుకున్నాం. ఏస్, అందులో నేనూ ఓ పాత్రధారినే అంటూ బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మానకొండూరులో జరిగిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారాయన. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేసీఆర్‌తో మాట్లాడి తెలంగాణ అనే అంశంతో ముడివిడిపోకుండా పార్టీని సన్నద్ధం చేస్తామన్నారు. టీఆర్ఎస్ పవర్‌లో లేకపోవచ్చు కానీ.. పవర్ ఫుల్ పార్టీ అన్నారాయన.

## రెండు రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి

**- ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు**

హైదరాబాద్ (ప్రజా మంటలు):
ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణ గడ్డపై తెదేపాకు పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు."ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు.



వారందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదు. పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదు. తెలుగుజాతి ఉన్నంతవరకు తెదేపా జెండా రెపరెపలాడుతుంది. సంక్షోభాన్ని మిగతా 2లో..

## త్వరలో బోలేబాబాను ప్రశ్నించనున్న పోలీసులు


న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
హత్రాస్‌లో బోలేబాబా సత్సంగ్‌లో తొక్కిసలాటపై విచారణకుగాను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించింది. ఈ ఘటనలో ఇప్పటికే తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కీలక నిందితుడు దేవ్‌ప్రకాశ్ సహా తొమ్మిదిమందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఓ రాజకీయ పార్టీ నిధులు సమకూర్చిందనే విషయంపైనా దర్యాప్తు చేస్తున్నామని, నిజమని తేలితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. మరోవైపు తొక్కిసలాట ఘటనపై అవసరమైతే బాబాను కూడా విచారిస్తామని దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ పేర్కొంది. దుర్ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సమర్పించాలని పౌరులకు సూచించింది. తొక్కిసలాటలో చనిపోయిన వారి పోస్టుమార్టం రిపోర్టులను పరిశీలిస్తే వారు ఊపిరా డకపోవడం వల్లే చనిపోయారని స్పష్టంగా తెలుస్తుంది. అంతేగాక సత్సంగ్ సమీపంలోనే దుండగులు పారిపోయేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసి ఉంచుకున్నారు. ఇందుకు మా వద్ద ఆధారాలున్నాయి. సాక్షులకు సెక్యూరిటీ ఇవ్వాలి'అని సింగ్ కోరారు.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

**- కాంగ్రెస్‌లోకి మరో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ?**

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు ప్రతిపక్ష నేతలు హస్తం గూటికి చేరగా..పార్టీ మారేందుకు మరికొందరు నేతలు సిద్ధంగా ఉన్నారు. మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్టు సమాచారం.జోగులాంబ గద్వాల జిల్లాలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన కొడుకు బండ్ల సాకేత్ రెడ్డితో కలిసి నిన్న శనివారం కాంగ్రెస్ చేరిన విషయం తెలిసిందే. ఇక, తాజాగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో పాటు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్ గూటికి చేరునున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ సీఎం రేవంత్‌తో భేటీ అయినట్టు సమాచారం. మరో రెండు లేదా మూడు రోజుల్లో వీరిద్దరూ హస్తం తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలుస్తోంది.ఇదిలా ఉండగా.. గద్వాల బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ మిగిలేలా కనిపించడం లేదు. ఎమ్మెల్యే వెంట అందరూ కాంగ్రెస్ పార్టీలోనే చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్?లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కూడా కాంగ్రెస్?లో చేరనున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక, రానున్న రోజుల్లో ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.

## ప్రజా నాడి




## ఉత్తరాఖండ్ అతలాకుతలం

**-చార్‌ధామ్ యాత్ర నిలిపివేత**

**- ఘాట్‌ల వద్దకు వెళ్లొద్దని హెచ్చరికలు**

రిషికేశ్ (ప్రజా మంటలు): ఉత్తరాఖండ్‌లో వర్షాలు కుండపోతగా కురుస్తున్నాయి. భారీగా వరద నీరు వచ్చి చేరడంతో గంగా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది.ఆదివారం నాటికి నీటిమట్టం రిషికేశ్‌లోని త్రివేణి ఘాట్, గంగా హారతి ప్రాంతాల్లో ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో రాత్రివేళల్లో ఘాట్‌ల వద్దకు పర్యాటకులెవరూ వెళ్లొద్దని రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన దళం హెచ్చరికలు జారీ చేసింది. ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ఎస్పీ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు మరో మూడు రోజుల పాటు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ప్రధానంగా కుమాన్, చమోలి, రుద్రప్రయాగ, పౌడీ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. మరోవైపు డెహ్రాడూన్, తెహ్రీ, హరిద్వార్, ఉత్తరకాశీ ప్రాంతాల్లోనూ భారీ వర్ష సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరింది. మరోవైపు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి శనివారం



మొదటి పేజీ తరువాయి


## రెండు రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి

అవకాశంగా మలచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చాం. నన్ను జైల్లో పెట్టినపుడు తెదేపా శ్రేణులు చూపించిన చొరవ మరువలేను. ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డా.నాలెడ్జి ఎకానమీకి తెదేపా హయాంలో నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, భారాస అభివృద్ధిని కొనసాగించాయి. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నాను. దాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ఆయనకు మరోసారి కృతజ్ఞతలు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరముంది. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. ఏపీ, తెలంగాణ అభివృద్ధే తెదేపా ధ్యేయం. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ. ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాం. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చింది. విభజన కంటే వైకాపా పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ.యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయి. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలివచ్చారు. రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఆర్ఐలు వచ్చారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చింది. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదు. రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తా" అని చంద్రబాబు తెలిపారు.

# తీరు మారని చైనా

### - భారత సరిహద్దుల్లో బంకర్ల నిర్మాణం!

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):




భారత్‌ను కవ్వించే ప్రయత్నాలు చేస్తోంది చైనా. ఇప్పటికే భారత సరిహద్దులను డ్రాగన్ దేశం అస్థిరపరిచే కుట్రను గత కొన్నేళ్లుగా అమలు చేస్తోంది. అయితే తాజాగా చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) తూర్పు లడఖ్‌లోని ప్యాగ్యాంగ్ సరస్సు చుట్టుపక్కల అండర్‌గ్రౌండ్ బంకర్లు నిర్మిస్తున్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా కనిపిస్తోందని రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు.ఆయుధాలు, ఇంధనం, సైనిక వాహనాల కోసం చైనా ఆర్మీ బంకర్లు నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్యాగ్యాంగ్ సరస్సుకు ఉత్తర వైపు పర్వతాల మధ్య చైనా ఆర్మీ బేస్ సిర్జాప్ వద్ద బంకర్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ బంకర్ల నిర్మాణాలు వాస్తవాధీన రేఖకు కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ప్రస్తుతం ఈ బంకర్లు నిర్మిస్తు్న ప్రాంతంలో 2020 ప్రారంభమైన ప్రతిష్టంభనకు ముందు ఎటువంటి మానవ సంచారం లేదు.2021-22 మధ్య నిర్మించిన బంకర్లుగా కనిపిస్తున్నాయి. ఈ బేస్‌లో ఆయుధాలు, ఇంధనం, ఇతర సామాగ్రి భద్రపరచం కోసం నిర్మించిన బంకర్లుగా కనిపిస్తున్నాయి. యూఎస్‌కు చెందిన బ్లాక్‌స్కై సంస్థ అందించిన ఉపగ్రహ చిత్రాల ఈ విషయం తెలుస్తోంది. సాటిలైట్ మే 30న తీసినఫొటోలో ఒక పెద్ద బంకర్.. దానికి ఎనిమిది ఎన్‌ట్రెన్స్‌లు. మరో చిన్న బంకర్.. దానికి ఐదు ఎన్‌ట్రెన్స్ ఉ?న్నట్లు స్పష్టం తెలుస్తోంది.అదే విధంగా పక్కనే పలు పెద్ద బిల్డింగ్‌లు, సైనిక వాహనాలతో అనేక షెల్టర్లు ఉన్నాయి. సైనిక వాహనాలను గగనతల దాడుల నుంచి రక్షించుకోవడానికి చైనా ఆర్మీ షెల్టర్లు నిర్మించుకున్నట్లు రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు.. ఇటీవల జరిగిన ఎస్‌సీవో సదస్సు సందర్భంగా ఆస్తానాలో భారత? విదేశాంగ మంత్రి జైశంకర్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ అయ్యారు. ఈ భేటీలో ద్వైపాక్షిక సంబంధాలపై లోతుగా చర్చించారు. సరిహద్దుల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఇరు నేతలూ తీర్మానించారు. ఇందుకోసం సైనిక, దౌత్య మార్గాల్లో ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపారు.

## మాతో టచ్‌లో 26 మంది ఎమ్మెల్యేలు..

### - వాళ్లు బీజేపీలోకి వస్తే: బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్ (ప్రజా మంటలు):



తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ప్రజా తీర్పుతో గెలిచిన కొందరు నేతలు పార్టీలు మారుతున్నారు. ఎవరూ ఏ పార్టీలో ఉన్నారో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.ఇలాంటి తరుణంలో కేంద్ర సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ మరో బాంబు పేల్చారు. తమతో 26 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పుకొచ్చారు.కాగా, బండి సంజయ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. కరీంనగర్ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. రాహదారులపై ఈరోజు ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష చేస్తున్నాను. ప్రసాదం, రామాయణ్ సర్క్యూట్ స్కీమ్స్ ద్వారా వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. రాబోయే రోజుల్లో కరీంనగర్- హసన్‌పర్తి రైల్వే లైన్ ప్రణాళికకు రూపొందిచబోతున్నాం. దాని వల్ల కరీంనగర్ వాణిజ్యపరంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి. కరీంనగర్‌కు ట్రిబుల్ ఐటీ వంటి విద్యాసంస్థల కోసం ప్రయత్నం చేస్తాను.ఇక, తెలంగాణలో రాజకీయాలకు వస్తే రాష్ట్రంలో 26 మంది ఎమ్మెల్యేలు మాకు టచ్‌లో ఉన్నారు. కానీ, వారంతా బీజేపీలోకి రావాలంటే కచ్చితంగా రాజీనామా చేయాల్సి ఉంటుంది. అందుకే వాళు మా పార్టీలోకి రావడానికి తర్జనభర్జన పడుతున్నారు. బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న వాళ్లను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. బీఆర్ఎస్ ఏ తప్పు అయితే చేసిందో కాంగ్రెస్ కూడా అదే తప్పు చేస్తోంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు' అంటూ కామెంట్స్ చేశారు.

## నెతన్యాహుకు నిరసన సెగలు

కీవ్ (ప్రజా మంటలు):



హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లో మారణహోమం సృష్టించి.. 250 మందికిపైగా పౌరులను బందీలుగా తీసుకెళ్లిన విషయం తెలిసిందే. దీంతో హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతిదాడులు చేపట్టింది. ఇలా గాజా లో యుద్ధం ప్రారంభమై నేటికి తొమ్మిది నెలలు పూర్తయ్యింది. ఈ క్రమంలోనే బందీలను విడిపించాలంటూ ఇజ్రాయెల్‌లో నిరసనకారులు కదం తొక్కారు. గాజాలో దశలవారీగా కాల్పుల విరమణకు మార్గం సుగమమైనట్లు కనిపిస్తోన్న వేళ.. ఈ పరిణామం చోటుచేసుకుంది.నిరసనకారులు దేశవ్యాప్తంగా హైవేలను దిగ్బంధించారు. ప్రజాప్రతినిధుల ఇళ్లముందు ప్రదర్శనలు నిర్వహించారు. కాల్పుల విరమణకు అంగీకరించాలని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. అక్టోబరు 7నాటి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన, బందీలుగా చిక్కుకున్నవారికి గుర్తుగా గాజా సరిహద్దు సమీపంలో 1,500 నలుపు, పసుపు రంగు బెలూన్లను ఎగురవేశారు. ఇదిలా ఉండగా.. బందీల్లో ఇప్పటివరకు 100 మందికిపైగా విడుదలయ్యారు. మరో 120 మంది అక్కడే ఉన్నారు. 40 మంది చనిపోయి ఉండొచ్చని టెల్అవీవ్ భావిస్తోంది. తమవారిని విడిపించాల్సిందిగా నెతన్యాహుపై బాధితుల కుటుంబీకులు, పౌరుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది.ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో ఇప్పటివరకు 38 వేల మంది పాలస్తీనీయులు మృతిచెందినట్లు స్థానిక ఆరోగ్యశాఖ తెలిపింది. దాడులను వెంటనే ఆపాలని అనేక దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. నవంబరులో ఓసారి కాల్పుల విరమణ సాధ్యమైంది. తాజాగా అమెరికా మద్దతిస్తున్న మూడు దశల కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు సాగుతున్నాయి. గాజాలో యుద్ధాన్ని ఇజ్రాయెల్ శాశ్వతంగా ముగిస్తేనే కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరిస్తామని చెప్పిన హమాస్.. తాజాగా ఆ కీలక డిమాండ్‌పై వెనక్కి తగ్గింది.

# ఉత్తరాఖండ్ అతలాకుతలం

ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

**చార్‌ధామ్ యాత్ర నిలిపివేత**

దేహ్రాదూన్: దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ ప్రాంతంలో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దీంతో చార్‌ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలీ జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు (ఒజీనిటబశ్రీతిటవబ) విరిగి పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు రాంనగర్‌లోని ఓ వంతెన కూలిపోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్ని కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

**జలపాతం చూసేందుకు వెళ్లి.. వరదలో చిక్కుకొని!**

ఓ జలపాతం చూసేందుకు వెళ్లిన టూరిస్టులకు ఊహించని పరిణామం ఎదురైంది. భారీ వర్షాల కారణంగా సమీపంలోని నది నీటి మట్టం



ఒక్కసారిగా పెరిగింది. దీంతో దాదాపు 80 మంది వరదలోనే చిక్కుకుపోయారు.రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు వారిని రక్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఘటన గోవా (ఉనీజీ)లో చోటు చేసుకొంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం..గోవాలోని సత్తారి తాలూకాలోని పాలి జలపాతానికి ఆదివారం భారీ సంఖ్యలో పర్యాటకులు వెళ్లారు. జలపాతాన్ని చేరుకోవాలంటే ముందుగా ఓ నదిని దాటాల్సి ఉంటుంది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో అక్కడి చేరుకున్నారు. అప్పటికే భారీ వర్షం రావడంతో నది నీటి మట్టం ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో 80 మంది అక్కడే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు రంగంలోకి దిగాయి.ఘటనాస్థలానికి చేరుకుని బాధితులను కాపాడేందుకు చర్యలను ముమ్మరం చేసాయి. ఇప్పటివరకు 50 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. మరో 30 మంది అక్కడే చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వారిని రక్షించేందుకు శ్రమిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అక్షత్ కౌశల్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## ఎన్టీఆర్ జిల్లాలో ఘోర ప్రమాదం

**- సిమెంటు పరిశ్రమలో బాయిలర్ పేలుడు - 20మంది కార్మికులకు తీవ్ర గాయాలు**

**- చికిత్స పొందుతూ ఇద్దరి మృతి.. - ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా**

ఎన్టీఆర్ జిల్లా (ప్రజా మంటలు):

ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలి 20మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను బిహార్, యూపీ, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. బాధితులకు విజయవాడలోని మణిపాల్, ఆంధ్రా ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వీరిలో అర్జున్, వెంకటేశ్ మృతి చెందారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ సృజన పరామర్శించారు. మరో ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా**

అమరావతి: ఎన్టీఆర్ జిల్లాలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో బాయిలర్ పేలిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై సీఎంఓ అధికారులతో మాట్లాడి తెలుసుకున్న చంద్రబాబు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుంచి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుంచి కూడా సాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

**ఘటనపై స్పందించిన మంత్రి సుభాష్**

సిమెంట్ పరిశ్రమలో పేలుడు ఘటనపై కార్మికశాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ స్పందించారు. ప్రీ హీటర్ లోపంతోనే పేలుడు జరిగినట్లు తెలిసిందని చెప్పారు. దాన్ని జాగ్రత్తగా నిర్వహించడంలో సంస్థ విఫలమైందన్నారు. ప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## రష్యాకు ధీటుగా ఉక్రెయిన్ ప్రతిదాడులు..

### - రష్యాలో పలు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ!

మాస్కో (ప్రజా మంటలు):



రష్యా చేస్తున్న దాడులను దీటుగా ఎదుర్కొంటున్న ఉక్రెయిన్.. డ్రోన్లు, క్షిపణి దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఇటీవల చేసిన డ్రోన్ల దాడితో రష్యాలోని మందుగుండు గోదాముల్లో మంటలు చెలరేగాయి.ఈ నేపథ్యంలో వొరోనెజ్ ప్రాంతంలో పలుచోట్ల అత్యవసర స్థితి విధించారు. ప్రధాని మోదీ రష్యా పర్యటనకు ఒక రోజు ముందు రష్యాలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌లో విద్యుత్ సరఫరా వ్యవస్థలే లక్ష్యంగా రష్యా కొంతకాలంగా దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలో సుమి ప్రావిన్సుపై ఇటీవల వైమానిక దాడులు చేసింది. దీంతో లక్షల మంది చీకట్లో మగ్గిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా సుమి ప్రావిన్సు రాజధానికి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో రష్యాపై ప్రతిదాడులకు దిగిన ఉక్రెయిన్.. వొరోనెజ్ ప్రాంతంపై డ్రోన్లతో విరుచుకుపడింది. మందుగుండు సామగ్రి ఉన్న గోదాములో మంటలు చెలరేగాయి. ఈ దాడుల్లో ప్రాణనష్టం ఏమీ జరగలేదని వొరోనెజ్ గవర్నర్ అలెగ్జాండర్ గుసేవ్ పేర్కొన్నారు. అయితే, కొన్ని ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నామన్నారు. అయితే, అక్కడ పేలుడు పదార్థాలు ఇంకా విస్ఫోటం చెందుతూనే ఉన్నాయని స్థానిక అధికారులు పేర్కొన్నారు.మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ జులై 8, 9 తేదీల్లో రష్యాలో పర్యటించనున్నారు. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు 22వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. సమకాలీన ప్రాంతీయ వ్యవహారాలు, అంతర్జాతీయ అంశాలు కూడా వీరు చర్చించే అవకాశం ఉంది. 2019 తర్వాత మోదీ రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కీలక పరిణామం

**- పోటీపై బైడెన్ త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటారు**

**- ఆయన సన్నిహితుడు హవాయి గవర్నర్ వెల్లడి**

వాషింగ్టన్ (ప్రజా మంటలు):



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ పోటీపై స్వపక్షం నుంచే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బరి నుంచి వైదొలగబోనని ఇప్పటికే ఆయన తేల్చి చెప్పారు. అయినప్పటికీ.. రేసు నుంచి పక్కకు జరగాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఆయనకు అత్యంత సన్నిహితుడు, హవాయి గవర్నర్ జోష్ గ్రీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోటీలో ఉండాలా? లేదా? అనే విషయంపై కొన్ని రోజుల్లో బైడెన్ తన నిర్ణయం వెల్లడిస్తారని శనివారం తెలిపారు. గ్రీన్ ఇటీవల బైడెన్ సహా ఇతర డెమోక్రాటిక్ పార్టీకి చెందిన గవర్నర్లతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన నుంచి ఈ తరహా ప్రకటన వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని బైడెన్ భావిస్తే.. ఆ స్థానంలో కమలా హ్యారిస్‌ను ఆయన ప్రతిపాదించే అవకాశం ఉందని తెలిపారు. "గెలవడం సాధ్యం కాదని అధ్యక్షుడు భావిస్తే ఆయన పోటీ నుంచి వైదొలగుతారు. ఆయన సన్నిహిత వర్గాలు సైతం పోటీ నుంచి దూరం కావాలని డిమాండ్ చేసినా అభ్యర్థిత్వంపై పునరాలోచిస్తారు. ఆ పదవికి తాను తగినవాడిని కాదని భావిస్తే ఆయన కచ్చితంగా పక్కకు జరుగుతారు. దీనిపై బైడెన్ త్వరలో తన నిర్ణయాన్ని వెల్లడిస్తారు" అని మీడియాతో మాట్లాడుతూ గ్రీన్ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కొన్ని క్లిష్ట సమయాలు ఉంటాయని గ్రీన్ అన్నారు. సొంతింట్లోనే పెద్దవాళ్లు అప్పుడప్పుడు వారి అభిప్రాయాలను వ్యక్తపర్చడంలో తడబడుతుంటారని తెలిపారు. అంతమాత్రాన వారి అనుభవం, తెలివితేటలు, కుటుంబంలో వారి పాత్రను విస్మరించలేమని తెలిపారు. అందుకే తాను ఇప్పటికీ బైడెన్‌కు మద్దతుగా ఉన్నానని పేర్కొన్నారు. పరోక్షంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడినంత మాత్రాన ఆయన సామర్థ్యాన్ని అనుమానించాల్సిన అవసరం లేదని వివరించారు.మరోవైపు వయసులో ట్రంప్ సైతం తక్కువేమీ కాదని గ్రీన్ గుర్తుచేశారు. బైడెన్ (ఃతిటవని) కంటే కేవలం మూడేళ్లు మాత్రమే చిన్నవారన్నారు. అధ్యక్షుడికి వయసుతో సంబంధంలేదని.. బాధ్యతలకు కట్టుబడి ఉండడం మాత్రమే ముఖ్యమని వ్యాఖ్యానించారు. అర్ధరాత్రి లేచి వివిధ దేశాల మధ్య అగ్గిరాజేసే ట్వీట్లు చేసే అధ్యక్షుడు మనకు అవసరం లేదని పరోక్షంగా ట్రంప్‌ను విమర్శించారు. బైడెన్‌తో అలాంటి సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. బైడెన్ పోటీ నుంచి నిష్క్రమించాల్సి వస్తే ఆ స్థానంలో ఎవరు ఉండాలనే విషయంపై ఆయనకే వదిలేస్తే బాగుంటుందని గ్రీన్ అభిప్రాయ పడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను (ఐజీఎజీశ్రీజీ ఊజీతీతీతిబ) ప్రతిపాదిస్తే మొత్తం డెమోక్రాటిక్ పార్టీ ఆనందిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం ఆమె కంటే మెరుగైన అర్హులు ఎవరూ లేరని పేర్కొన్నారు.

## భాజపాకు అనేక అంశాల్లో కేసీఆర్ మద్దతిచ్చారు

- 16 ఎంపీ సీట్లు గెలిచి ప్రధాని కావాలని కలలు కన్నారు
- మంచి పాలన అందించకనే ప్రజలు ఓడించారు
- జూపల్లి కృష్ణారావు విమర్శలు

హైదరాబాద్, (ప్రజా మంటలు):



భాజపాకు పార్లమెంటులో కేసీఆర్ అనేక అంశాల్లో మద్దతు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. ప్రతి సందర్భంలో రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలోని 16 ఎంపీ సీట్లు గెలిచి కేసీఆర్ ప్రధాని అవ్వాలని కలలు కన్నారు. ఆయనే మంచిగా పరిపాలిస్తే కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు అధికారం ఇచ్చారు? ప్రజలు ఎక్కడైనా తప్పు చేస్తారా?ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు చేశారా? దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ సీఎం అయ్యారు. రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత భారాస నేతలకు ఉందా? విలువలు, నిజాయతీ లేని పార్టీ భారాస. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ చాలా నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పోయింది" అని జూపల్లి కృష్ణారావు అన్నారు.

# అత్యాశ పరులు



వీరభద్రపురం అనే రాజ్యంలో గురువర్మ అనే రాజు ఉన్నాడు.ఆ రాజు మంచి మనసు కలవాడు. ఆ రాజుకి ఇద్దరు తమ్ముళ్ళు.రవి వర్మ మరియు శివ వర్మ. కాని వారు అత్యాశపరులు. రాజుకి అందమైన మనసు గల భార్య ఉంది .తన పేరు మిత్ర.. వీరికి ఒక పుత్తడి బొమ్మ లాంటి చిన్న కూతురు ఉంది. తన పేరు ద్యుతి.

ఈ అత్యాశ తమ్ముళ్ళు రాజు యొక్క మంచితనాన్ని చూసి ఓర్వ లేక ఒక రోజు రాజుకి అతని భార్యకి అన్నంలో గతం మర్చిపోయె మందు కలుపుతారు. అదే రోజు రాత్రి ఆ రాజుని అతని భార్యని కూతురుని ఆ రాజ్యం నుండి వెళ్లగొడతారు.వారు పొరుగు రాజ్యంలో ఉన్న చిన్న ఊరులో ఉంటారు.

కొన్ని సంవత్సరాలు గడుస్తాయి. ద్యుతి చాలా మంచి అమ్మాయి. తనకు ఇప్పుడు ఇరవై ఏళ్ళ వయసు.తనకి తన బంధువులు ఎవరూ కూడ తెలియదు.తన అమ్మ నాన్నలు చిన్న పిల్లల వలె ప్రవర్తించినా కూడా ఏ రోజు విసుగు చెందలేదు. కంటికి రెప్పలా చూసుకునేది. తను అమ్మా నాన్నలతో ,చిన్న పిల్లలతో కలిసి ప్రతి రోజూ ఆటలు ఆడుతూ ఉంటుంది.

ఒక రోజు ఆ రాజ్యం యొక్క రాజ కుమారుడు జగన్నాథ్ ఆ ఊరికి గుర్రంపై వచ్చాడు.వచ్చి రాగానే చిన్న పిల్లలతో ఆడుకుంటున్న ద్యుతిని చూసాడు. ఆమెను చూడగానే ఒక రాజ కుమారి లా కనిపించింది.రాజ కుమారుడు తన గుర్రం దిగి ద్యుతి దగ్గరకు వెళ్ళాడు. ద్యుతి ని పరిచయం చేసుకున్నాడు.ద్యుతి కూడ తన పేరు అడిగింది.

" నా పేరు జగన్నాథ్,నేను ఈ రాజ్యానికి యువరాజును "అన్నాడు జగన్నాథ్ . ద్యుతి కుటంబ వివరాలు అడిగాడు. తనకు బంధువులు ఎవరూ లేరని,చిన్న తనంలో ఈ ఊరుకు వచ్చామని,అమ్మా, నాన్నలు గతం మరిచిపోయారని,చిన్న పిల్లల వలె ఆడుకుంటున్నారని చెప్పింది ద్యుతి. జగన్నాథ్ ఆమె అమ్మా,నాన్న లను చూసాడు. వారు మహారాజు,మహారాణి లా కనిపించారు. కాని వారు చేస్తున్న పనులు చిన్న పిల్లలవలె ఉన్నాయి.అతనికి చిన్నప్పుడు వారి నాన్న చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది.

"వీరభద్రపురం రాజు గురువర్మ ను అతని తమ్ముళు ్ళ అన్నంలో విషం పెట్టి పిచ్చివాడిని చేసి రాజ్యం నుండి వెళ్ల గొట్టారు .గురు వర్మ తనకు స్నేహితుడని, అతడు, అతని భార్య,కూతురు ఎక్కడున్నారో తెలియదని,ఎప్పటికైనా గురువర్మ నుమంచివాడిగా మార్చాలి."

జగన్నాథ్ ద్యుతిని,ఆమె అమ్మ నాన్నలను రాజ భవనానికి తీసుకెళ్ళాడు. గురువర్మ ను చూసిన మహారాజు విశ్వనాథ్ చాలా బాధపడినాడు.తన స్నేహితునికి ఈ పరిస్థితి తెచ్చిన వారికి బుద్ధి చెప్పాలని నిర్ణయం తీసుకున్నాడు.

"మా దగ్గర చాలా ధనం,బంగారం ఉందని,మీ రాజు గతంలో మాకు సహాయం చేసాడని, అందువల్ల మాకు వ్యాపారం లో ఎక్కువ లాభాలు వచ్చాయని,అందులో సగం మీ రాజ్యానికి ఇవ్వాలని అనుకుంటున్నాము .మేము చెప్పిన చోటుకు మీరు వస్తే ఇస్తామని "జగన్నాథ్ ఒక లేఖ వ్రాసి వీరభద్రపురం పంపించాడు.

అత్యాశ పరులైన రవి వర్మ, శివ వర్మ లు జగన్నాథ్ చెప్పిన చోటుకు వచ్చారు. జగన్నాథ్ తన సైన్యం తో వారిపై దాడి చేసి బంధించాడు. గురు వర్మ ఆరోగ్యాన్ని నయం చేసి, వీరభద్రపురం రాజ్యాన్ని అప్పగించాడు.గురు వర్మ తన స్నేహితుడైన విశ్వనాథ్ కు కృతజ్ఞత చెప్పాడు. ద్యుతి, జగన్నాథ్ మంచి స్నేహితులయ్యారు.

-కారంకంటి ప్రహారిని,
9వ తరగతి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా
9959007914




**కథల రచయితలకు ఆహ్వానం**

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ ప్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా మారిశెట్టి సూర్యప్రకాష్



జగిత్యాల జూలై 07 (ప్రజామంటలు): హైదరాబాదులో బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్. కృష్ణయ్య ఎం.పి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకు, బి.సి లను చైతన్య పరిచినందుకుగాను జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మారిశెట్టి సూర్యప్రకాష్ ను బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించనైనది, బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు సూర్యప్రకాష్ ను జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సంఘ నాయకులు అలిశెట్టి ఈశ్వరయ్య, తిరుపురం రాంచందర్, బండపెల్లి మల్లీశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన ఎస్.ఐ. శ్రీనివాస్ యశోద ఆస్పత్రిలో మృతి

### మరణవార్త విని గుండెపోటుతో ఎస్.ఐ. మేనత్త మృతి





హైదారాబాద్ జూలై 07 (ప్రజామంటలు): భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట ఎస్.ఐ. శ్రీరాముల శ్రీనివాస్ మృతి చెందారు. జూన్ 30న మహబూబాబాద్ లో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. అప్పటి నుంచి హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు కన్నుమూశారు. తన భర్త ఆత్మహత్యకు సి.ఐ. జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, సుభాని, శేఖర్, శివనాగరాజు కారణమని భార్య ఇచ్చిన ఫిర్యాదుతో వారిపై అట్రాసిటీ కేసు నమోదైంది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇది ఇలా జరుగగా వరంగల్ జిల్లా దుగ్గొండి మం. నాచినపల్లిలో అశ్వరావుపేట ఎస్సై శ్రీ రాముల శ్రీనివాస్ మరణ వార్త విని గుండె పోటుతో అతని మేనత్త రాజమ్మ మృతి చెందినట్లు తెలిసింది.

## పేకాట ఆడుతున్నవాళ్లను రైతుల గెటప్ వేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులు





రాజన్న సిరిసిల్ల జూలై 07 (ప్రజామంటలు): పేకాట ఆడుతున్నవాళ్లను రైతుల గెటప్ వేసి అక్కడికి చేరుకుని అందరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పేకాట రాయుళ్లు తమ ఆటకు ఇబ్బందుల్లేని పోలీసులు, కుటుంబ సభ్యులకు అనుమానం రాని రహస్య ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లో పోలీసులు దిమ్మతిరిగే ప్లాన్ వేశారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. అయితే పోలీసులు రాగానే పరుగులు తీస్తుండటంతో వారు ఈసారి అదిరిపోయే స్కెచ్ వేశారు. అయితే పేకాట రాయుళ్లను పట్టుకునేందుకు పోలీసులు కూలీల వేశం వేశారు. పోలీసులకు ముస్తాబాద్ మండలంలోని బందనకల్ గ్రామ శివారు ప్రాంతంలో పంటపొలాల మధ్య పేకాటాడుతున్నారనే సమాచారం అందింది.. అయితే, పోలీస్ జీప్ రాగానే పరుగులు తీస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు కూలీలుగా మారి.. పేకాట స్థావరం దగ్గరికి వెళ్లారు.. వ్యవసాయ కూలీలుగా భావించి.. ఈ పేకాట రాయుళ్ళు దర్జాగా పేకాట ఆడుతున్నారు. కూలీలే కదా అని వారి దగ్గరకు వెళ్లే వరకు పేకాట ఆడుతున్న వారు పెద్దగా పట్టించుకోలేదు.. చివరకు వారు దగ్గరికి వెళ్లి చుట్టూ చేరారు.. అప్పుడు కూడా వాళ్లకు అర్థం కాలేదు.. చివరకు డ్రెస్ చూసి పేకాట రాయుళ్ళు దెబ్బకు హడలెత్తిపోయారు. అటు పారిపోలేక ఇటు ఏం చెప్పాలో అర్థం కాక నీళ్లు నములుతూ కవర్ చేసే ప్రయత్నం చేశారు పేకాటరాయుళ్లు. చివరకు పోలీసులు పేకాట ఆడుతున్న ఏడుగురుని అరెస్ట్ చేసి వారి దగ్గరి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## జగిత్యాలలో స్పెషల్ డ్రైవ్, వాహనాల తనిఖీ 25 ద్విచక్ర వాహనాల సీజ్

జగిత్యాల జూలై 07 (ప్రజామంటలు): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్ వారి సిబ్బందితో పాటు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల డాక్యుమెంట్ సరిగా లేని వాటికి మరియు హెల్మెట్ ధరించనీ వారికి ఫైన్ విధించారు అదేవిధంగా వాహనదారుల డాక్యుమెంట్ సరిగా లేని వారిపై వారి యొక్క వాహనాలను సీ చేసి వారిపై కేసు నమోదు చేసి 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఉపాధ్యాయుల అక్రమ స్పౌస్ బదిలీలపై చర్యలు తీసుకోవాలి తపస్ డిమాండ్



జగిత్యాల జులై 07 (ప్రజామంటలు): ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వివిధ క్యాడర్లలో ప్రత్యేక కేటగిరీ కింద పలువురు ఉపాధ్యాయులు తప్పుడు విధానాలతో జిల్లా కేంద్రానికి సమీపాన బదిలీ ఉత్తర్వులు పొందినారని నిబంధనలకు విరుద్ధంగా వీరి బదిలీలు జరిగాయని స్పౌస్ మరియు ప్రత్యేక కేటగిరి బదిలీలన్నిటిని పరిశీలించి సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... పాఠశాల విద్యాశాఖ సూచించిన నియమ నిబంధన ప్రకారం స్పౌస్ కేటగిరి కింద బదిలీ ఉత్తర్వులు పొందాలంటే భార్య కాని భర్త గాని పనిచేసే చోటు నుండి మొదలుపెట్టి పాఠశాలలకు ఆప్షన్స్ ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కొందరు ఉపాధ్యాయులు ఆన్లైన్లో బదిలీలు కదా అని ఎవరు చూస్తారులే అని తమ ఇష్టం వచ్చినట్టు ఆప్షన్స్ పెట్టుకొని నిబంధనలకు విరుద్ధంగా పట్టణ ప్రాంతాలలో బదిలీ ఉత్తర్వులు పొందారని వారు వివరించారు. బుగ్గారం మండలంలో పనిచేస్తున్న ఒక ఎస్జీటీ ఉపాధ్యాయినీ తన భర్త అదే మండలంలో పనిచేస్తున్నప్పటికి అక్కడ ఖాళీలు ఉన్నప్పటికీ, వాటిని ఆప్షన్స్ పెట్టుకోకుండా జిల్లా కేంద్రానికి సమీపంలోని పాఠశాలలను ఎంచుకొని అక్రమంగా బదిలీ ఉత్తర్వులు పొందినారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా మరికొందరు ఇలాంటి ఉత్తర్వులు పొందినట్లు తెలుస్తోంది. అలాగే ఉపాధ్యాయుల అన్ని క్యాడర్లలో జరిపిన ప్రత్యేక కేటగిరిలో పొందిన బదిలీ ఉత్తర్వులన్నిటిని పరిశీలించాలని అవకతవకలకు పాల్పడ్డ ఉపాధ్యాయులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపెల్లి ప్రసాదరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓడ్నాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సన్మానించిన కుల బాంధవులు



జగిత్యాల జులై 07 (ప్రజామంటలు): మున్నూరుకాపు రాష్ట్ర మరియు జగిత్యాల జిల్లా సంఘం కార్యవర్గం మరియు కులబాంధవులు ఇటీవల పదవి కాలం పూర్తి అయి పదవి విరమణ చేసిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. పదవి కాలంలో అండ దండలుగా నిలిచిన కుల బాంధవులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మున్నూరుకాపు ఆడబిడ్డగా సంఘం అభివృద్ధికి కులబాంధవుల అభ్యున్నతికి తోడ్పతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు మణికొండ రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వొద్నాల రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ,హరి అశోక్ కుమార్,లైశెట్టి వెంకన్న,సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు, చెట్ పల్లి సతన్న, బందారి విజయ్, తీగల వెంకన్న, చీటీ లక్ష్మీ నారాయణ, సమిండ్ల శ్రీనివాస్,తోట మల్లికార్జున్, కొలగాని లచ్చన్న, దండే వెంకన్న, నీలి ప్రతాప్, చిట్ల మనోహర్, తీగల శ్రీనివాస్, తీగల సూర్య ప్రసాద్,కొలగాని అంజన్న, కీలగడ్డ గంగన్న, తోట కిరణ్, కోల శ్రీనివాస్, కొలగాని అంజన్న, సమిండ్ల రాజేష్, జంగిలి చంద్రమౌళి, తంగెళ్ల రమేష్, తంగెళ్ల సత్యనారాయణ, దాడి కిషన్, అత్తినేని శ్రీనివాస్, పుప్పాల నగేష్, పోలు రాజేందర్, షేర్ల మోహన్, ఆరే మల్లేశం, పవన్ మున్నూరుకాపు కులబాంధవులు పాల్గొన్నారు.

# భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు

## రాజారావు వర్ధంతి




రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 %-% 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందారు.

రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవారు. ఆయనకు ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవారు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది.

ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా - ఎ - ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివారు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్సులోని మొపెయి విశ్వ విద్యాలయం (%ఖఅఱజవతీంఱఎ శీట వీశీఅజూవశ్రీశ్రీఱవతీ%)లో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నారు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించారు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చారు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1943-1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించారు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఆయన ముఖ్య కారకులు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించారు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నారు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగారు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నారు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. అయన

తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి,



ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించారు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నారు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించారు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం (ూవతీజూవత్), భ్రాంతికి, త్రాడు (=శీజూవ), వాస్తవానికి ప్రతీకలు.

కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్మ, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్‌బీ ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943%-%44)బీ విదర్ ఇండియా? (1948), ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా. ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశారు.

రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందారు.

1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యుస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించారు.

## ఐఎంఏ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



కోరుట్ల జులై 07 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) 8వ వార్షిక మెడికల్ కాన్ఫరెన్స్ కోరుట్ల లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ... గతంలో జగిత్యాల ఐఎంఎ అధ్యక్షునిగా, రాష్ట్ర స్థాయిలో ఐఎంఎ లో చేసిన అనుభవం ఉందని అన్నారు. ఐఎంఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనేక కాన్ఫరెన్స్ లలో పాల్గొన్నాను అని అన్నారు. నేడు రాష్ట్రంలో చాలా మంది వైద్యులు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడం శుభ సూచకం అని, ఐఎంఎ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయటంలో చొరవ చూపుతామని అన్నారు.

# జీఎస్‌టీని 5 శాతం చేయండి

## ప్రభుత్వాన్ని కోరుతున్న పాలసీదారులుఅందరికీ బీమా అప్పుడే సాధ్యం - కొత్త బడ్జెట్‌పై ఆశలు

హైదరాబాద్: దేశంలో 2047 నాటికి అందరికీ బీమా అందించాలనే లక్ష్యాన్ని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) విధించుకుంది.

జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు ఇప్పుడు ఒక తప్పనిసరి అవసరంగా మారిపోయాయి. మరోవైపు వైద్య బీమా ప్రీమియం ఏటా 15 శాతం వరకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొవిడ్ తర్వాత ఈ పాలసీలకు ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. కానీ, పెరిగిన ప్రీమియంతో చాలా మంది బీమాకు దూరం అవుతున్నారు. ఈ భారం నుంచి ఉపశమనం కలిగించాలంటే.. ఆరోగ్య బీమా పాలసీలపై వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ)ను ప్రస్తుతం ఉన్న 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని పరిశ్రమ వర్గాలు, పాలసీదారులు కోరుతున్నారు.

రానున్న నాలుగేళ్ల కాలంలో సాధారణ బీమా రంగం 7.1 శాతం మేరకు వృద్ధి సాధించే అవకాశాలున్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. బీమా సంస్థల ప్రీమియం వసూళ్లూ ఏటా 15 శాతం మేరకు పెరుగుతున్నాయి. ఇప్పటికీ బీమా రంగం విస్తృతి 5 శాతంలోపే ఉందని గణాంకాలు చెబుతున్నాయి. దీన్నిబట్టి, అందరికీ బీమా లక్ష్యం నెరవేరాలంటే ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు తప్పవని జీఎస్‌టీతోనే దీన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**5 శాతం వరకూ..**

ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య బీమా అవసరం పెరిగిందన్న మాట వాస్తవం. కాబట్టి, ఈ పాలసీలపై ఉన్న జీఎస్‌టీని 18 శాతం నుంచి 5 శాతానికి పరిమితం చేయాలని సాధారణ బీమా ఏజెంట్ల సంఘం ప్రభుత్వానికి ప్రతిపాదనలను ఇచ్చింది. ఈ బడ్జెట్‌లో దీనిపై ఒక స్పష్టత ఇవ్వాలని కోరింది. ప్రీమియం రేట్లు పెరుగుతూ ఉండటంతో పాలసీల పునరుద్ధరణ తగ్గుతోందని ఈ సందర్భంగా పేర్కొంది. 'ఆరోగ్య బీమా పాలసీల పునరుద్ధరణ సగటున 65-75 శాతం మేరకే ఉంటోంది. దీనికి ప్రధాన కారణం, ప్రీమియం పెరగడం, జీఎస్‌టీ అధికంగా ఉండటమే' అని ఆర్థిక శాఖకు పంపిన బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని, జీఎస్‌టీని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

**పరిమితి రూ.50,000**

వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియం పెరిగినందున ఆరోగ్య బీమా పాలసీల మినహాయింపు పరిమితిని రూ.50,000 వరకూ చేయాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. ప్రస్తుతం సెక్షన్ 80డీ కింద వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలకు రూ.25,000 వరకే మినహాయింపు ఉంది. నలుగురున్న కుటుంబానికి రూ.10లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ తీసుకుంటే.. ప్రీమియం రూ.30,000 వరకూ ఉంటోంది. తల్లిదండ్రుల కోసం తీసుకున్న పాలసీలకూ ప్రీమియం భారీగానే చెల్లించాల్సి వస్తోంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, బీమా ప్రీమియం మినహాయింపు పరిమితిని రూ.50,000కు పెంచాల్సిన అవసరం ఉందని పాలసీదారులు భావిస్తున్నారు. ఆరోగ్య బీమా వరకూ కొత్త పన్ను విధానంలోనూ మినహాయింపును అనుమతించాలని బీమా రంగ నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో టౌన్ పోలీస్ ల అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్, వాహనాల తనిఖీలు...

జగిత్యాల జూలై 7 (ప్రజా మంటలు)



జిల్లా కేంద్రంలో టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్, వాహనాల తనిఖీలు.. జగిత్యాల టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు జగిత్యాల పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ మరియు ట్రాఫిక్ సిబ్బంది, తో స్పెషల్ డ్రైవ్ లో బాగంగా వాహనాల తనిఖీ చేశారు .. ఈ సందర్భంగా పట్టణ సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఇందులో భాగంగా వాహనాల యొక్క డాక్యుమెంట్ సరిగా లేని వాటికి మరియు హెల్మెట్ దరించనీ వారికి ఫైన్ విధించామని, అదేవిధంగా వాహనదారుల డాక్యుమెంట్ సరిగా లేని వారిపై వారి యొక్క వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసామని 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు. తప్పనిసరిగా వాహనదారులు హెల్మెట్ ఉంచాలని వాహనాల యొక్క పత్రాలను ఉంచుకోవాలని, వాహనంపై నేమ్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని లేనియెడల వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి వాహన దారులకు కౌన్సిలింగ్ ఇచ్చి నెంబర్ ప్లేట్లను అమర్చారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ మల్లేష్, ఏఎస్ఐ సంధాని, టౌన్ పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# గృహ పథకానికి రూ.55,000 కోట్ల సబ్సిడీ!

## 2023-24 కంటే 50% అధికం



దిల్లీ: రాబోయే బడ్జెట్‌లో గ్రామీణ గృహ పథకానికి సబ్సిడీల కేటాయింపును 50 శాతం మేర పెంచి సుమారు రూ.55,000 కోట్లకు చేర్చే అవకాశం ఉందని ఈ పరిణామాన్ని దగ్గర నుంచి గమనిస్తున్న వర్గాలు తెలిపాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో భాజపాకు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడం ఇందుకు నేపథ్యమని పేర్కొన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ గృహ పథకానికి రూ.32,000 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చింది. గ్రామాల్లో రహదారుల అభివృద్ధి, వ్యవసాయ రంగంపై ఆధారపడుతున్న లక్షలాది మంది యువతకు ఉద్యోగ కల్పన కార్యక్రమాలు చేపట్టడం సహా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై అధికంగా వ్యయ కేటాయింపులు చేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. ఇందులో భాగంగానే గ్రామీణ గృహ పథకానికి సబ్సిడీని పెంచే యోచనను ప్రభుత్వం చేస్తోందని ఆ వర్గాలు తెలిపాయి. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే గ్రామీణ గృహ పథకం ప్రారంభమైన 2016 తర్వాత ఇంత భారీ మొత్తంలో వార్షిక కేటాయింపులను పెంచడం ఇదే తొలిసారి అవుతుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన(గ్రామీణ) గృహ పథకం కింద ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో పేద కుటుంబాలకు సుమారు 2.6 కోట్ల గృహాలను మంజూరు చేసింది. వచ్చే కొన్నేళ్లలో అదనంగా 2 కోట్ల గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒత్తిడిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ: 'అధిక ద్రవ్యోల్బణం, రైతుల ఆదాయాల వృద్ధిలో స్తబ్దత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంద'ని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అందువల్ల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెలలో ప్రకటించబోయే బడ్జెట్‌లో కేవలం గ్రామీణ గృహ పథకానికే కాకుండా ఇతర గ్రామీణ రంగ పథకాలకు కూడా గణనీయ స్థాయిలో కేటాయింపులను పెంచే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ కల్పన కార్యక్రమానికి ప్రభుత్వం రూ.86,000 కోట్ల మేర వ్యయ కేటాయింపులు చేయొచ్చని ఇంతకుమునుపు అంచనా వేయగా.. ఇప్పుడు దానికి మించే కేటాయిస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. అయితే ఈ అదనపు వ్యయ కేటాయింపులకు పార్లమెంట్ అనుమతిని ప్రభుత్వం తీసుకోవాల్సి రావొచ్చు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ రహదారులపై వ్యయ కేటాయింపులను ఇంతకుమునుపు రూ.12,000 కోట్లుగా అంచనా వేయగా.. ఈ మొత్తాన్ని పెంచుతూ ప్రత్యేక ప్రతిపాదనను కూడా బడ్జెట్‌లో చేసే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి.

# డబుల్ బెడ్ రూమ్ లకు మోక్షమెప్పుడో...!

**పూర్తి అయి సంవత్సరాలు గడుస్తున్న పంపిణీకి నోచుకొని పరిస్థితి**

**జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్. శ్రీరామ్ శ్యామ్**

జమ్మికుంట (ప్రజామంటలు)





జమ్మికుంట జడ్పీటీసీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ విలేకరుల సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి డా. శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ.... గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో డబల్ బెడ్రూం నిర్మాణ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వారు సందర్భంగా గుర్తు చేశారు. అందులో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం వందల సంఖ్యలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడం జరిగింది. కానీ ఇప్పటివరకు కూడా డబల్ బెడ్ రూమ్ నిరుపేదలకు పంచకపోవడం మూలంగా అనేకమంది నిరుపేదలు కిరాయి ఇళ్లల్లో జీవనం కొనసాగిస్తున్నారు,వారు గుర్తు చేశారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలో ధర్మారం, కొత్త మార్కెట్ వద్ద వందల కొద్ది డబుల్ బెడ్ రూమ్ నిర్మించినప్పుడు కూడా వాటిని పంచకపోవడం మూలంగా అసాంఘిక కారణాలకు అడ్డాగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాకుండా హుజురాబాద్ నియోజకవర్గం నిర్మించిన అన్ని రెండు పడకల గదుల ఇండ్లను పంచాలని జెడ్పిటిసి డిమాండ్ చేయడం జరిగింది. గత ప్రభుత్వం కొన్ని కారణాలవల్ల పంచకపోయినప్పటికీ కూడా ఈ ప్రభుత్వం అయినా ,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డబల్ బెడ్రూంలో పంచాలని వారు ఈ సందర్భంగా కోరారు. గతంలో జమ్మికుంట పట్టణ, మండల అధికారుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాల నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటి కూడా వాటికి మోక్షం జరగలేదని వారు గుర్తు చేశారు. వందల కోట్ల రూపాయలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకులకు కేటాయించి నిర్మాణం చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. డబల్ బెడ్రూములు ఇండ్లను నిరుపేదలకు పంపిణీ చేయడం లేక మూలంగా ప్రజా ధనం దుర్వినియోగం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డబల్ బెడ్రూంలను ఇండ్లను నిరుపేదలకు పంచాలని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డా. శ్రీరామ్ శ్యామ్ డిమాండ్ చేశారు.

# భారతీయ సంస్కృతి లో గురువుకు విశిష్ట స్థానం

**ఆర్.ఎస్.ఎస్. వక్తలు సాయి మధుకర్, నూతికట్ల సత్యం, జితేందర్ రెడ్డి ల ఉద్ఘాటన**

రాయికల్ జూలై 07 (ప్రజా మంటలు):



భారతీయ సంస్కృతి లో గురువుకు విశిష్ట స్థానం ఉన్నదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సహకార్య వాహ్ సాయిమదుకర్ జీ, నూతికట్ల సత్యం జీ, దొంగ జితెందర్ రెడ్డి లు ఉద్ఘాటించారు. ఆర్.ఎస్.ఎస్. శాఖల ఆధ్వర్యంలో రాయికల్, రామాజీపేట్ మేడిపల్లి లో శివాజీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గురుపూజా ఉత్సవాలకు ప్రధాన వక్తగా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సనాతన హిందూ విశ్వగురు భారత్ ధ్యేయంగా సంఘం పని చేస్తున్నదని, హిందూ గురుపరంపర విశ్వానికి ఆదర్శమని, వ్యాస గురు పౌర్ణమి ప్రత్యేకతను వర్ణించారు. సనాతన ధర్మానికి, త్యాగానికి, సమర్పణ భావానికి ప్రతీక అయిన భగవాధ్వజాన్ని ఆర్.ఎస్.ఎస్ గురువుగా స్వీకరించి ఆరాధిస్తుందని, ప్రపంచంలో ఏ సంస్థ కూడా వంద సంవత్సరాలు నిలబడలేదని, సంఘం 2025 దసరా నాటి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని, సంఘం వ్యక్తి ఆధారితంగా కాకుండా సనాతన ధర్మ సిద్ధాంతం ఆధారంగా నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి లో ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశస్థానాకి చేరుకున్నదని త్వరలో మూడవ స్థానంకు చేరుకుంటదని మన ప్రధాని అమెరికా పార్లమెంట్ ఉపన్యసించి ప్రపంచ చరిత్రలో భారతదేశ ఔన్నత్యాన్ని చాటారని అన్నారు. స్వామి వివేకానంద విశ్వ సర్వమత సమ్మేళనంలో సనాతన ధర్మ విశిష్టత ను, గురుపంరను, గురువు శక్తి ఔన్నత్యాన్ని చాటారని అన్నారు. ప్రపంచానికి మార్గదర్శన చేయడానికి భారతదేశం వైపు చూస్తున్నదని ఇది మన దేశానికి గర్వకారణమని అన్నారు. మానవులుగా అవతరించిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు కూడా గురువుల సాంగత్యం, ఉపదేశంతో దేవతలై ఆరాధింపబడుతున్నారని, ఛత్రపతి శివాజీ, స్వామి వివేకానంద కూడా గురువుల ద్వారానే తయారై శివాజీ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని, వివేకానంద ప్రపంచానికి హిందూధర్మ విశిష్టతను తెలిపి విశ్వవ్యాప్తం చేసారని అన్నారు. ప్రతీ స్వయం సేవక్ రోజుకు ఒక గంట సేపు నిత్యం శాఖలో పాల్గొని జాతీయ భావాలు కలిగిన వ్యక్తిగా నిర్మితమౌతు, సనాతన ధర్మ పరిరక్షణ పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, క్రిష్ణవేని టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ జూపల్లి తిరుపతి రావు, డాక్టర్ తురగ రాజరెడ్డి, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, విజ్ డమ్ స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు, బొమ్మకంటి రాంగోపాల్, గాజెంగి అశోక్, గన్నవరం గంగాధర్, కుర్ర శ్రీనివాస్, సామల్ల సతీష్, పందిరి లక్ష్మీ నర్సయ్య, వట్టిమల్ల శ్రీనివాస్, దాసరి మాణిక్యం, శంకరాచారీ, తోపారపు గణేష్, సురేష్, దాసరి గోవర్దన్, కట్ట రాము, బోయిని నరేందర్, నేతుల తిరుపతి, అంబల్ల రవిందర్ రెడ్డి, అంబల్ల శివ, రాజేందర్ రెడ్డి, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి స్కూల్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల కలయిక

**15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు - ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు**

జమ్మికుంట జూలై 07 (ప్రజామంటలు):



సాంకేతిక పరిజ్ఞానం పెరిగి ఒకరినొకరు వాట్సాప్ ఫేస్బుక్ లో పలకరింపులు తప్ప ఫేస్ టు ఫేస్ కలుసుకోలేని ఈ బిజీ లైఫ్ లో జమ్మికుంట గౌతమి పాఠశాలకు చెందిన 2008-09 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక గార్డెన్స్ లో 15 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పుడు వారికి విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారితో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఘనంగా శాలువా శీలుడులతో సన్మానించడం జరిగింది. జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్య నేర్పిన ఉపాధ్యాయులది కీలకపాత్ర అని పాఠశాల స్థాయిలోనే విద్యార్థి క్రమశిక్షణ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతాడని ఎక్కడికి వెళ్ళినా పాఠశాల స్నేహితులు కట్టే కాలే అంతవరకు తోడుగా ఉంటారని ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు గెట్ టుగెదర్ ప్రోగ్రామ్స్ నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు రమణారెడ్డి, మహమ్మద్ అంకూస్. గుండ్ల రమేష్, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కోమల్ రెడ్డి, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.





జగిత్యాల జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ జడ్పీ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవి విరమణ పొందిన సందర్భంగా జగిత్యాల జిల్లా మున్నూరు కాపు (పటేల్) ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు

# కరాటే బెల్ట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బండాలింగాపూర్ విద్యార్థులు

మెట్ పల్లి జులై 07 (ప్రజామంటలు): జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ ఆధ్వర్యంలో మూడవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో బండలింగాపూర్ గడి ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ మెరిట్ విభాగములో మహిత, శ్రీ హర్షిని, మనితేజ్ హశ్వంత్ లు జూనియర్ మెరిట్ విభాగములో మన్విష్, అశ్వంత్ లు ఉత్తమ ప్రతిభ కనబర్చినారు. ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, విశ్వతేజ, కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గీతాభవన్ లో సౌందర్యలహరి ప్రారంభం

జగిత్యాల జులై 07 (ప్రజామంటలు):



జిల్లా కేంద్రంలోని గీతాభవన్ లో పురాణ బ్రహ్మ తిగుళ్ల విశు శర్మచే సౌందర్యలహరి పురాణ ప్రవచన కార్యక్రమం ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితులు నంబి వేణుగోపాలాచార్య కౌశిక జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రతినిత్యం ఉదయము 9:30నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఈ కార్యక్రమం కొనసాగును. ఈనెల 13 వరకు 7 రోజులపాటు కార్యక్రమం కొనసాగును. కాగా ఆదివారం ప్రారంభం రోజున 9 మంది బాలికలచే కుమారి పూజ నిర్వహించారు. ప్రతినిత్యం కార్యక్రమ అనంతరం తీర్థప్రసాద వితరణ జరుగునని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం భజన కార్యక్రమం కొనసాగింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్యాకేజ్డ్ ఆహార వస్తువులపై సమాచారం పెద్ద అక్షరాల్లో..

**ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్పులు!**

దిల్లీ: ప్యాకేజ్డ్ ఆహార వస్తువులపై ముద్రించే పోషక సమాచారంలో మార్పులు చేయడానికి ఆహార నియంత్రణాధికార సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ) శనివారం ఆమోదం తెలిపింది. మొత్తం ఉప్పు, చక్కెర, శాచురేటెడ్ కొవ్వు తదితర అంశాలను పెద్ద అక్షరాల్లో, బోల్డ్ ఫాంట్‌లో ఉంచాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్‌ను త్వరలోనే జారీ చేసి, వివిధ వర్గాల స్పందనను కోరనుంది. తాజా మార్పుల కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (లేబెలింగ్ అండ్ డిస్‌ప్లే) రెగ్యులేషన్స్, 2020లో సవరణలు చేయడానికి 44వ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఛైర్‌పర్సన్ అపూర్వ చంద్ర పేర్కొన్నారు. 'ఈ సవరణలతో వినియోగదారులు ఆయా ఉత్పత్తుల్లో పోషక విలువల గురించి మరింత మెరుగ్గా అర్థం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకర నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుంద'ని పేర్కొన్నారు.



**ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు ఎం.పి. ధర్మపురి అరవింద్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com